హిందూ ధర్మం విశిష్టతను తెలుసుకోవాలి

భిక్కనూరు, బతుకమ్మ :హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయులు తెలుసుకోవాలని గీతా కేంద్రం మెట్ పల్లి నిర్వాహకులు విశోక తీర్థ స్వామీజీ, సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పల ప్రసాద్ తెలిపారు. భిక్కనూరులో అంగడి బజార్లో సోమవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. వారు మాట్లాడుతూ హిందువులంతా సంఘటితమై భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టడానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని పాటిస్తూ హిందువులంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. గడప లోపల కులమని గడప దాటితే అందరము హిందువులం అన్న భావనతో మెలగాలని సూచించారు. ప్రతి గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్క హిందూ పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకోగా పెద్ద ఎత్తున జైశ్రీరామ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజబాబు గౌడ్, రమేష్, రవి, అశోక్, కిరణ్, రాములు, హిందూ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు ఉన్నారు.

పోక్సో కేసులో బండి భగీరథ్ పై తక్షణమేవిచారణ ప్రారంభించండి...

డిజిపిని ఆదేశించినసీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, బతుకమ్మ:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిబండి సంజయ్ తనయుడు బండి సాయి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసు పై ప్రభుత్వంస్పందించింది. ఈనెల 8న పేట్ బషీరాబాద్పోలీస్ స్టేషన్ లో నమోదైన పోక్సో కేసు విచారణ తక్షణమే చేపటాలని సీఎం రేవంత్రెడ్డి డిజిపి సివి. ఆనంద్ ను ఆదేశించారు. సోమవారం ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి డిజిపి ఆనంద్ తో బండి భగిరథ్ పై నమోదైన కేసువివరాల గురించి మాట్లాడారు. కేసు నమోదు విచారణ ఆలస్యం పై వివరణ కోరగా మోదీ పర్యటనభద్రత పర్యవేక్షణ కారణమని తెలిపినట్లు సమాచారం . ఈ కేసు విచారణకు ప్రత్యేకబృందాలను ఏర్పాటుతో ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. కేంద్ర మంత్రి బండి సంజయ్తనయుడిపై నమోదైన కేసు విచారణ చెపట్టి చర్యలు తీసుకోవాలని సోమవారం హైదరాబాద్ లోనిరసన కార్యక్రమాలు కొనసాగాయి. బండి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసు పై తెలంగాణరాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సంస్థ చైర్మన్ సీతా దయాకర్రెడ్డి పోలీస్ కమిషనర్ ద్వార వివరాలు తీసుకుని విచారణకు బెంచ్ ఏర్పాటు చేసినట్లుతెలిసింది.ఇదిలా ఉండగా బిజేపి చీప్ రామచంద్రరావు బండి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసు పై స్పందించారు. బండి సంజయ్ మా నాయకుడు అతని గురించి మాకు బాధ్యత ఉంటుంది అతని తనయుడిపై పోక్సో కేసులు నమోదైన అతనికి పార్టీకి సంబంధం లేదన్నారు. కేసు విచారణ అంతా పోలీస్ శాఖ చూసుకుంటుందని అన్నారు

సత్ప్రవర్తన కలిగిన 13 మందిపై రౌడీ షీట్ తొలగింపు

కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర

కామారెడ్డి, బతుకమ్మ :సత్ప్రవర్తన కలిగిన 13 మంది పై రౌడీషీట్లు తొలగిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర తెలిపారు. కామారెడ్డి జిల్లాలో రౌడీయిజంపై సోమవారం ఆయన దిశా నిర్దేశం చేశారు. రౌడీ మేళ అనే కార్యక్రమం ద్వారా రౌడీ షీటర్ల లో మార్పు కోసం మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో నేరాలు, బెదిరింపులు, దందాలకు పూర్తిగా నో ఎంట్రీ అని తెలిపారు. 10 ఏళ్ల నేరరహిత ప్రవర్తన ఉంటే రౌడీషీట్ తొలగించడానికి అవకాశం ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో ఆయుధాల ప్రదర్శనపై కఠిన నిఘా ఉంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్ప్రవర్తన చూపిన 13 మందికి షీట్ల తొలగింపునకు ప్రత్యేక కమిటీని నియమించారు. "రౌడీయిజం వద్దు – ప్రశాంత జీవితం ముద్దు" అనే నినాదంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

సోమనాథ్‌లో మోడీ రోడ్ షో...

పురాతన ఆలయంలో శివుడికి పూజలు

వెబ్ డెస్క్, బతుకమ్మ:భారతదేశ నాగరికత పటిష్టత, ఆధ్యాత్మిక కొనసాగింపు ,సాంస్కృతిక ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా పునర్ నిర్మితసోమనాథ ఆలయం నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. సోమనాథ్ ఆలయ ప్రతిష్ఠ జరిగి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రధాని మోదీ సోమవారం గుజరాత్‌లోనిప్రభాస్ పటాన్‌లో ఒక భారీ రోడ్‌షో లో పాల్గొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం 1951లోభారతదేశపు తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పునరుద్ధరించిన ఈ ఆలయాన్నిప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రస్తుతం జరుగుతున్న సోమనాథ అమృత్ మహోత్సవ్ వేడుకలలో భాగంగా ప్రధాని పర్యటనజరిగింది. 1026 లో మహమూద్ ఆఫ్ గజనీ ఆలయంపై చేసిన తొలి దానికి 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది ప్రారంభంలో జరుపుకున్న విస్తృతసోమనాథ స్వాభిమాన్ పర్వంతో కూడా ఈ కార్యక్రమం ఏకకాలంలో జరిగింది.మోదీకి స్వాగతంపలకడానికి, ఆలయ సముదాయం సమీపంలోని హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్ జీసర్కిల్ వరకు ఉన్న దాదాపు 1.5 కిలోమీటర్ల పొడవునా వేలాది మంది భక్తులు స్థానికులుగుమిగూడారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు నడుమ ప్రధానమంత్రి కాన్వాయ్ తీరప్రాంతపట్టణం గుండా నెమ్మదిగా కదులుతుండగా, కాషాయ జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ మార్గాన్ని ఇరువైపులా ప్రజలు బారులుతీరారు.ఈ వేడుకలకు మరింత శోభను చేకూరుస్తూ, పశ్చిమ బెంగాల్ సహా వలు రాష్ట్రాలకు చెందిన కళాకారులు రోడ్‌షో మార్గంలోనినిర్దేశిత ప్రదేశాలలో సాంప్రదాయ జానపద నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. తద్వారా ఈ కార్యక్రమం భారతదేశపు విభిన్నసాంస్కృతిక సంప్రదాయాల ప్రదర్శనశాలగా నిలిచింది.

రోడ్‌షో అనంతరం, మోదీ శివునికి అంకితం చేయబడిన పురాతన ఆలయాన్ని సందర్శించి, పలు సంక్షిప్తమైన పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి విశేష మహా పూజ, కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆలయ పతాకాన్ని లాంఛనంగా ఎగురవేశారు. పూజ సమయంలో హెలికాప్టర్ల నుంచి ఆలయంపై పూలరేకులను కురిపించారు. హిందూ మతంలో అత్యంత పవిత్రమైన జ్యోతిర్లింగాలలో ఒకటైన ఆలయంచుట్టూ ఇది కనువిందు చేసే దృశ్యాన్ని సృష్టించింది

బంగారం బిస్కెట్‌ను ఎత్తుకెళ్లిన పెయింటర్

పట్టుకుని బిస్కెట్‌ను రికవరి చేసిన పోలీసులు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :పెయింటింగ్ పనికోసం వచ్చిన పేయింటర్ ఇంటి యజమానుని ఏమరు పాటుగా ఉండటం గమనించి పనిలో భాగంగా ఇంటి సజ్జపై ఉన్న బంగారు బిస్కెట్ ను చోరి చేశారు. ఆలస్యంగా గుర్తించిన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పెయింటర్ ను పట్టుకుని బంగారం బిస్కెట్ ను రికవరి చేసి అతడిని రిమాండ్ కు పంపించారు.. నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ కథనం ప్రకారం...నిజామాబాద్ నగరంలోని ఆనంద్ నగర్ ప్రాంతంలో ఒక ఇంటిలో పెయింటింగ్ పనులు జరుగుతున్నాయి. అక్కడ పెయింటింగ్ కోసం నగరంలోని ధర్మపురి హిల్స్ ప్రాంతానికి చెందిన షేక్ ఫరీద్ అలియాస్ షేక్ షరీఫ్ తో పాటు మరో పెయింటర్ ఈసా బిన్ అబ్దుల్లా అలియాస్ దాన్ తో కలిసి పనికి వెళ్లాడు. పనిలో భాగంగా ఇద్దరు ఇంటిలో పెయింటింగ్ వేసి సాయంత్రం పని ముగించుకొని వాళ్ళిద్దరూ ఇంటికి వెళ్లిపోయారు. ఈ క్రమంలో గత నెల మే 9 న ఉదయం అందాజా 10 గంటలకు సజ్జపై పెట్టుకున్న బ్యాగును చెక్ చేయగా అందులో 100 గ్రాముల బంగారం (స్వశ్రీశ్రీ బిస్కట్) కనబడలేదు. వెంటనే

ఇంటి యజమాని పడకంటి మౌనిక ఇదో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై ఫిర్యాదు అందుకున్న ఐదవ టౌన్ పోలీస్ సిబ్బంది చాకచక్యంగా సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించి, పెయింటింగ్ పనికి వచ్చిన అనుమానితుల వివరాలను సేకరించి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో షేక్ ఫరీద్ అలియాస్ షేక్ షరీఫ్ దొంగలించిన బంగారాన్ని అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా సోమవారం ఉదయం బాబన్ సాబ్ హవేడ్ బ్రిడ్జ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుచుండగా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుడు తన నేరాన్ని ఒప్పుకోగా, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు బిస్కెట్‌ను స్వాధీనం



చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఇట్టి కేసు ఛేదనకు నిజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, బి.ప్రకాష్ ఆధ్వర్యంలో టీం గా ఏర్పడి బి.శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్, ఎం.గంగాధర్ సబ్ ఇన్స్ పెక్టర్ పిఎస్ ఐదవ టౌన్, సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోదించి ఇట్టి దొంగతనం కేసులో నిందితుని గా ఉన్న షేక్ ఫరీద్ ఏ షేక్ షరీఫ్ ను పట్టుకున్నారు. నిందితుని పట్టుకున్న పై పోలీసు సిబ్బంది అందరిని బి.ప్రకాష్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, నిజామాబాద్ డివిజన్ అభినందిశీచారు.

హత్యాయత్నం కేసులో తండ్రికొడుకులకు పది సంవత్సరాల జైలు శిక్ష

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :నాన్న కాలం జేసిండు. కాలంతో కలిసి వచ్చిన నాన్న ఉద్యోగం వారసత్వంగా వచ్చింది. ఆస్తి, ఉద్యోగం గురించి అన్నదమ్ముల మధ్య లొల్లి. రాజీ ప్రతిపాదికన పెద్దల సమక్షంలో రాజీ. రాజీకి ససేమి అన్న తమ్ముడు. గోరుతో పోయేది గొడ్డలి దాకా తెచ్చుకున్నారనేది అనేది పాత సామెత. గోరుతో పోయేది రాడ్ దాకా తెచ్చుకున్నాడు అనేది కొత్త సామెత. పెద్దల మాట సద్దన్న మూట అని పెద్దలు వట్టిగనే అనలేదు. పెద్దలు కుదిరిచ్చిన రాజీ పద్ధతి అదే మధ్యవర్తిత్వం కాదుపామున్నదు. రాడు తీసిండు, రక్తం చిమ్మించిండు. అఖరుకు కొడుకుతో కలిసి పదేళ్ల కారగార శిక్షకు గురైండు. ఇది ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన నిజమైన కథ.నేర న్యాయ విచారణలో భాగంగా మొత్తం పది మంది సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, ఎనిమిది ద్రువీకరించుకున్న పత్రాలు,ఒక వస్తుగత సాక్ష్యాన్ని మార్క్ చేసి,ముద్దాయిల తరపున డిఫెన్స్ సాక్ష్యం నమోదు చేసుని,ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాది వాదనలు విని నలభై పేజీల తీర్పు వెలువరించిన న్యాయస్థానం తీర్పు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నవీపేట్ మండలం

పది వేల జరిమానా

బినోల గ్రామానికి చెందిన నీరడి గంగాధర్, నీరడి చిన్న గంగాధర్ అన్నదమ్ములు.వీరి తండ్రి హన్మాండ్లు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించారు. తండ్రి మరణశీతరం చిన్న గంగాధర్ ఎలాగోలా గ్రామ రెవెన్యూ అధికారిగా ఉద్యోగం వారసత్వంగా సంపాదించుకున్నాడు.వారసత్వంగా వచ్చిన ఉమ్మడి ఆస్తి, ఉద్యోగం విషయంలో అన్న తమ్ముడి మధ్య పంచాయతీ ఉన్నది. కుల పెద్దల సమక్షంలో 25 జనవరి, 2025 న మౌఖిక రాజీ పరిష్కారం చేసుకున్నారు. జనవరి 28 తేదిన పెద్దల ముందు పేపర్స్ మీద వ్రాసుకుని ఒప్పందంపైన సంతకాలు చేసుకుందామని మాట్లాడుకున్నారు.ఒప్పందం విషయంలో తనకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని అవి తనకు సమ్మతం కావని గొడవ చేసి చిన్న గంగాధర్ వెళ్ళిపోయాడు.ఆస్తి పంపకాలతో పాటు వారసత్వంగా వచ్చిన ఉద్యోగంను నష్ట పోవలసి వస్తుందనే కోపంతో, కక్షతో సాయంత్రం ఐదు గంటలకు చిన్న గంగాధర్ ఇనుప రాడ్ తో అన్న గంగాధర్ తలపై, కుడి భుజంపై కొట్టి తీవ్రంగా గాయపరచి హత్యయత్నం చేశారు.అడ్డుపడిన అతని భార్య లలితను చిన్న గంగాధర్ కొడుకు దేవేందర్ రాడ్ తో తలపై కొట్టి తీవ్రంగా గాయ పరచాడు.గంగాధర్ కుమారుల్లైన ప్రసాద్,శ్రీకాంత్ లను చిన్న గంగాధర్ అతని కుమారుడు దేవేందర్ రాడ్ తో కొట్టి హత్యయత్నం చేశారని, ఇద్దరు ముద్దాయిలైన చిన్న గంగాధర్, దేవేందర్ ల ఉమ్మడి లక్ష్యం ఉన్నదనే నేర అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణలో రుజువు అయినట్లు జడ్జి దుర్గా ప్రసాద్ తమ తీర్పులో ద్రువీకరించారు.భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 109 (1) హత్యయత్నంకు గాను పది సంవత్సరాల కఠిన కారగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించారు. ఇద్దరు ముద్దాయిల ఉమ్మడి లక్ష్యం ఉన్నదనే నేరం రుజువు అయినందున సెక్షన్ 3(5) ప్రకారం మరో పది సంవత్సరాల, పది వేల రూపాయల జరిమానా విదిస్తూ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్ తీర్పు చెప్పారు.శిక్షలన్ని ఏకకాలంలో అనుభవించాలని జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు.